తెలంగాణ ప్రభుత్వ పథకాలు బాగున్నాయి

● ఏఎస్ఓలు

శ్రీనివాస్‌నగర్‌లో ఏఎస్ఓలను సన్మానించిన ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, సర్పంచ్ వెంకటరమణ చౌదరి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 20 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రణాళికలు, ప్రజా సంక్షేమ పథకాలు బాగున్నాయని కేంద్ర సర్వీసుల్లో ఏఎస్ఓ ఉద్యోగాలు పొంది శిక్షణ కోసం ఫీల్డ్ సర్వేకు మండలంలోని శ్రీనివాస్‌నగర్‌కు వచ్చిన ట్రైనర్స్ అన్నారు. శుక్రవారం గ్రామంలో వారికి ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, సర్పంచ్ వెంకటరమణ చౌదరి వీడ్కోలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు చాలా బాగున్నాయన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పల్లె పకృతి వనం, వైకుంఠ ధామం, స్వచ్ఛ తాగునీరు ఇలా అన్ని ప్రజలకు ఉపయోగపడేవే అన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శి గజ్జల అనితా రెడ్డి పాల్గొన్నారు.

మహా సరస్వతి దేవీగా దుర్గమ్మ

ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

అడవిదేవులపల్లి, అక్టోబర్ 20 : మండల కేంద్రంలో కొలువై ఉన్న మహిషాసురమర్దిని అమ్మవారు దేవీ నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం మహా సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ పూజారి వెల్లటూరి రామ్మోహన్ మొదట గణపతి పూజ నిర్వహించగా అనంతరం అమ్మవారికి శ్రీసూక్త ప్రకారంగా పంచామృతాభిషేకాలు, సహస్రనామాలతో, భూ సూక్త, దుర్గాసూక్త పారాయణాలతో భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

PLOT FOR SALE

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-302707

కావలెను

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్ : 7995675525
NTW-315286

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638

గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- అడవిదేవులపల్లిలో ఎన్నికల ప్రచారం

బంగారుగడ్డతండా ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

అడవిదేవులపల్లి, అక్టోబర్ 20 : గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని బంగారుగడ్డ తండా, ఉల్సాయిపాలెం, తాటిచెట్టుతండా, గాంధీ నగర్, కాల్వకట్ట, బంజారాతండా, గోన్యతండా, చాంప్లాతండా, కొత్తనందికొండ, జిలకురకుంట తండా, అడవిదేవులపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిర్యాలగూడ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ రాకముందు కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని, స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు బేరీజు వేయాలన్నారు. కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను ప్రజలు నమ్ముదన్నారు. 60 ఏండ్లుగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమిలేదన్నారు. రూ.300 కోట్లతో దున్నపోతులగండి, చిట్యాల ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించి పనులను శరవేగంగా చేపట్టడం జరుగుతుందన్నారు. చిన్న మండలమైన అడవిదేవులపల్లికి ప్రభుత్వం నుంచి నిధులను తీసుకొచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మండలంలోని ప్రతి తండా, ప్రతి గ్రామంలోని ప్రజలతో తనకు సుదీర్ఘకాలం అనుబంధం ఉన్నదన్నారు. రైతులకు, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్‌ను అందించిన ఏకైక రాష్ట్రంగా దేశంలోనే తెలంగాణ నిలిచిందని తెలిపారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టో జనరంజకంగా ఉన్నదని చెప్పారు. వికలాంగుల పింఛన్ రూ.4 వేల నుంచి రూ.6 వేలకు, ఇతరుల పింఛన్ రూ.5 వేలకు పెంచుతామని మ్యానిఫెస్టోలో చెప్పడం పట్ల పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అంతకుముందు మండలంలోని ఉల్సాయిపాలెం గ్రామం బంగారుగడ్డతండాలో ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, వైస్ ఎంపీపీ కూరాకుల మల్లీశ్వరీగోపీనాథ్, మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల చినరామయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొత్త మర్రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పొలు నాగార్జున, సీనియర్ నాయకుడు ఎం.సూర్యానాయక్, ఏఎంసీ చైర్మన్ బైరం బుచ్చయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బంగారుగడ్డతండాలో ప్రచారానికి హాజరైన ప్రజలు

ఎమ్మెల్యే పరామర్శ..

మాడ్గులపల్లి : మిర్యాలగూడకు చెందిన ముడుంబై రామానుజాచార్యులు తన భార్య మంగతాయారుతో కలిసి శుక్రవారం ఉదయం కారులో హైదరాబాద్‌కు బయల్దేరారు. ఈ క్రమంలో మండలంలోని టోల్ ప్లాజా వద్దకు రాగానే కారును వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో కారు స్వల్పంగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఆగి విషయం తెలుసుకుని బాధితులను పరామర్శించారు. వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

రూ.5.80 లక్షలు స్వాధీనం

రైల్వే స్టేషన్‌లో వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకున్న నగదు చూపుతున్న ఎస్ఐ నర్సింహులు

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 20 : మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో వ్యక్తి నుంచి రూ.5.80 లక్షలు రూరల్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్ఐ దోరెపల్లి సర్పింహులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా దాచపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన చిరు వ్యాపారి బూతుపూరి వెంకట్‌రెడ్డి మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌లో సంచరిస్తున్నాడు. సివిల్ పోలీసులు, రైల్వే పోలీసులు అతడి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా రూ.5.80 లక్షల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

'పంట నాశనం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి'

మాడ్గులపల్లి, అక్టోబర్ 20 : గడ్డి మందు పిచికారి చేసి కావాలనే చేతికొచ్చిన పంటను నాశనం చేసిన వ్యక్తిపై అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితురాలు కొలిపాక సోని శుక్రవారం కోరారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుర్రప్పగూడెం గ్రామానికి చెందిన కొలిపాక సోనికి గ్రామంలోని సర్వే నెం.472లో తన తండ్రి వరకట్నం కింద ఇచ్చినటువంటి భూమిలో తన అన్న సిలువేరు వెంకన్న మూడు రోజుల క్రితం రాత్రి సమయంలో తన పొలంలో గడ్డి మందు పిచికారి చేసి పంటను నాశనం చేసినట్లు తెలిపింది. పొలం తనకు చెందదంటున్నట్లు పేర్కొంది. విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

సుడిదోమను నివారించాలి

● ఏఓ సైదానాయక్

మాడ్గులపల్లి, అక్టోబర్ 20 : రైతులు సరైన మోతాదులో మందులు వాడితే పంటకు ఆశించిన సుడిదోమను నివారించవచ్చని ఏఓ సైదానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిల్ల, పెద్ద దోమలు నీటి పై భాగంలో దుబ్బుల మొదళ్ల దగ్గర నుంచి రసం పీల్చడం వల్ల పైరు సుడులు సుడులుగా ఎండిపోతుంది. నివారణకు తొలిదశలో ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా బ్యూప్రోఫెజిన్ 1.6 గ్రాములు లేదా పైమెట్రోజైన్ 0.6 గ్రాములు లేదా డైనోటేఫ్యూరాన్ 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొదళ్ల దగ్గర పిచికారి చేస్తే సుడిదోమను నివారించవచ్చని పేర్కొన్నారు.

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు

తిరుమలగిరి, అక్టోబర్ 20 : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు దసరా పండుగ సందర్భంగా నాలుగు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నుంచి మంగళవారం వరకు మార్కెట్‌కు సెలవులు కావునా రైతులు మార్కెట్‌కు ధాన్యం తీసుకురావద్దని సూచించారు. బుధవారం యధావిధిగా నడుస్తదన్నారు.

శారీరక ఉల్లాసానికి క్రీడలు దోహదం : ఎస్ఐ సైదులు

నాగారం, అక్టోబర్ 20 : క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని నాగారం ఎస్ఐ సైదులు అన్నారు. పస్తాల గ్రామంలో దసరా, బతుకమ్మ సందర్భంగా నిర్వహించే కబడ్డీ, కోలాట పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్యాల ఈశ్వరమ్మ, నాగయ్య, పాల్గొన్నారు.